
# చెత్తకుండీ

-కవనశర్మ

లక్ష్మీప్రియరావు దిగజారుతున్న ధైర్యాన్ని కూడదీసుకుని 'ఎందుకట' అని అడిగాడు ఫోన్లో.



పెద్ద చదువుల పెద్ద గారి టెలిఫోన్ల చిన్నది పెద్దగా జవాబు చెప్పక చిన్నగా క్లుప్తంగా 'తెలియదు' అని చెప్పి ఫోను పెట్టేసి పి.పి.గారి గదిలో పూలకుండీలో అందమైన గాజు పాత్రతో శుద్ధమైన నీరు పోసియ్యడానికి పోయింది.

పి.పి.గారు సుందరమైన పూలకుండీకి నీరు పోస్తున్న సుందరాంగిని ''చెప్పావా'' అని అడిగారు.

''చెప్పాను. ఇవాళ సాయంత్రం మీరు ఎల్.పి.గారిని ప్రైవేట్‌గా కలుసుకోవాలనుకుంటున్నట్లు. అందుకని కాలేజీలోనే ఉండమని చెప్పమన్నారని చెప్పాను.''

''గుడ్'' అన్నారు పి.పి.గారు.

అదే సమయానికి ఎల్.పి. 'నా ఖర్మ కొద్దీ' అన్నాడు. ''పి.పి.గారు ఎందుకొస్తున్నారట'' అని అడిగిన ప్రిన్సిపాల్‌తో, ఎల్.పి.కి. చెమటలు పోస్తున్నాయి. పి.పి.గార్ని పి.సి.పి అంటూ ఉంటాడు. ఎల్.పి. హుషారుగా ఉన్నప్పుడు.

''పి.సి.పి'' అంటే అని ప్రిన్సిపాల్ వినయంగా మరోసారి అడుగుతాడు.

''అదేనయ్యా ప్రైవేటు కాలేజీల పెనిమిటి- అంటే నీకు నాకు, మనలాంటి పది మందికి మొగుడు'' అని వివరిస్తాడు. కాని ఇవాళ హాస్యం ఆడే మూడ్ లేదు. పి.పి.గారితో 'ముఖాముఖి' ఏర్పాటైనప్పుడు హాస్యం తన్నుకురాదు. ఊపిరాడనట్టుంటుంది. ఎల్.పి.కే కాదు. కాలేజీల్ని కన్న తండ్రులకెవరికైనా!

పి.పి.గారికి రాష్ట్రంలో పెద్ద విద్యావేత్తగా మంచి పేరుంది. యుక్త వయస్సు రాగానే ఛాన్సు వచ్చి వైస్ ఛాన్సలర్ అయ్యారు. అందులో మంచి పేరు తెచ్చుకుని పి.పి. అయ్యారు. ఆయనకి విద్యా విధానాల పట్ల నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయి. విద్య ప్రైవేటీకరణ ఆయనకు పడదు. విద్యని ప్రజల పరం చేస్తే ప్రజల్లో అందరూ మంచివాళ్ళే ఉండరు కదా. డబ్బు యావున్న లక్ష్మీప్రియులుంటారు. లక్ష్మీదాసులుంటారు. చదువుల అమ్మడిని అంగట్లో పెట్టి అమ్మాలని చూస్తారు. లక్ష్మీపుత్రుల పంపత్తు కుమారులు చదువు 'కొందా' మని ఎగబడ్డారు. అందుకని ఆయన 'డొనేషన్లు రద్దు' అన్న నినాదం చేశారు. పి.పి.గారి పేరు ముందున్న డి.ఆర్. అక్షరాలు పి.హెచ్.డి. సూచనలే అయినా ఆయన్ని అందరూ ఆప్యాయంగా డొనేషన్ల రద్దు పి.పి.గారంటారు. ఆయన సి.వి. అంటే 'కరిక్యులమ్ వైటె' నిండా కాపిటేషన్లు వద్దు అన్న అంశం గురించి ఇచ్చిన ఉపన్యాసాలు ప్రచురించిన వ్యాసాల పట్టికలే ఉంటాయి. ఆ విధంగా ఆయన సి.వి.కేపిటేషన్లు వద్దని ప్రకటిస్తుంది.

ఆయన ప్రైవేట్ కాలేజీల తనిఖీకి వెళ్తే నిముషంలో అక్కడున్న లోపాలన్నీ గుర్తించి అటువంటి కాలేజీ లుండటం వల్ల రాష్ట్రానికి వచ్చే ముప్పు గురించి రిపోర్టులు వ్రాస్తారు. ఆయన పక్కలోకి పడతుల్ని పంపిద్దామని ప్రయత్నించిన వారు, కడుపులో కల్లు నింపుదామని చూసిన వారు చావు దెబ్బలు తిన్నారు. పి.పి. దగ్గర ఆ పప్పులుడకలేదు.

అయితే ఒక కడుపున కాసిన పిల్లలే ఒకలా ఉండరు. ఒక చేతికున్న వేళ్ళన్నీ ఒకలాగా ఉండవు. అటువంటప్పుడు ఒక కమిటీలో మెంబర్లందరూ ఒక లాగా ఎలా ఉంటారు ఉండరు, లేరు, పి.పి.గారి కమిటీలో ప్రభుత్వపరంగా నడిచే కాలేజీల ప్రిన్సిపాళ్ళు ఇద్దరున్నారు. అందులో ఒకతను కాసుల కామరాజా. అతనికి ప్రైవేట్ కాలేజీలంటే తగని చికాకు. ప్రైవేటు కాలేజీల వల్ల స్టాండర్డ్స్ పడిపోతున్నాయంటూ కల్లు తాగిన కోతిలా గెంతుతూ ఉంటాడు. అతను పి.పి.తో ఇన్‌స్పెక్షన్‌కి వచ్చినప్పుడు కాలేజీలో లేని ఎక్విప్‌మెంట్ లిస్టంతా రాశారు. అవన్నీ లక్ష్మీప్రియరావు కోసమని, లేకపోతే కాలేజీకి రికగ్నిషన్ లేకుండా పోతుందని చెప్పాడు. ఇదంతా జరిగి ఏడాదైంది.

ఆ రోజున లక్ష్మీప్రియరావు జవాబు చెప్పే లోపల ప్రిన్సిపాల్ మేధావి నోరు తెరిచి జవాబు చెప్పడం మొదలు పెట్టాడు. ఆయనకి తన తర్కం మీద గొప్ప నమ్మకం ఉంది. తన తర్కం వినగానే అవతల వారు మూర్ఛపోతాడనే మూర్ఖ

త్వం ఉంది.

అందుకని, 'అయ్యా కాకా గారూ! మీరూ, పి.పి.గారూ మా కాలేజీలో లేని ఎక్విప్‌మెంటు గురించి సెలవిచ్చిన మాట లన్నీ రైటే! కాని దయచేసి అర్థం చేసుకోండి! అని ఎందుకు కొనలేకపోతున్నాం అన్న విషయం ఉదాహరణకి ఐఐటిలలో ఒకొక్క విద్యార్థి మీద ముప్ఫై ఐదు నుంచి నలభై దాకా ప్రభుత్వం ఖర్చు పెడ్తుంది. ఇంక గవర్నమెంటు నడిపే సాధారణ కాలేజీలు తల ఒక్కింటికి ఇరవై- ఇరవై అయిదు వేల దాకా ఖర్చు పెడ్తుంది. మరి మమ్మల్ని తల ఒక్కొంటికి పదివేలు మాత్రం జీతంగా పుచ్చుకోమంటారు మీరు. కాలేజీలో చేరాక జీతం పెంచరాదంటారు మళ్ళీ.

జీతం రూపంలో వచ్చిన డబ్బులో 90 శాతం దాకా ఉద్యోగుల జీతాలకి పోతాయి కదా! ఇక మిగిలిన దాంట్లో వర్కింగ్ ఎక్స్‌పెన్సెస్ పిఎఫ్‌లు గట్రా పోతాయి. ఇవన్నీ గాక పది మంది విద్యార్థుల కో మేష్టరుండాలంటారు. పదహారు మందికి ఒకడుంటేనే కటకటగా ఉంది. అలాంటప్పుడు మీ షరతులన్నీ ఎట్లా చెప్పండి'' అని 'చచ్చావా' అన్నట్టు చూశాడు ప్రిన్సిపాల్ మేధావి.


కాగా చావలేదు. సమయానికి గుర్తు చేశారు. మీరు మీ కాలేజీలో పదిమంది ప్రొఫెసర్లని, ఇరవై మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లని నియమించాల్సి ఉండగా సగమే నింపి మిగిలిన సగానికి టెంపరరీ లెక్చరర్లని విద్యా సంవత్సరం మూడు నెలలు గడిచాక నియమించి రెండు నెలల ముందర తీసేస్తున్నాడని తెలిసింది. అది కూడా మేం రిపోర్టు రాయాలి'' అంటూ కూతందుకున్నారు. ఎల్.పి. తల

## జాషువా రిపార్టీ

ఒకసారి భారీ యెత్తున మద్రాసులో కవి సమ్మేళనం జరుగుతోంది. ఆహ్వానితులైన కవులంతా వేదిక నలంకరించారు. వారిలో కవి సమ్రాట్ విశ్వనాథ, దేవులపల్లి, కవికోకిల జాషువా, కవి కోకిల దువ్వూరి రామిరెడ్డి యింకా కొందరు ప్రముఖులు వున్నారు. మొదటి నుంచి రామిరెడ్డి గారితో జాషువా గారికి సాన్నిహిత్యం హెచ్చు. వారిద్దరూ పక్క పక్కన చేరి మాట్లాడుకుంటున్నారు.

వారిద్దరినీ చూచిన 'విశ్వనాథ ''పక్షులు రెండూ ఒక చోటికి చేరాయే'' (ఇద్దరూ కవి కోకిలలు) అని చమత్కరిస్తే వెంటనే జాషువా గారు-

''కిరాతుడి కన్ను ఇంకా పక్షుల మీదనే వున్నదే'' అని తిరుగు దెబ్బ తీశారు. (కిరాతుడు క్రౌంచ పక్షిని కొట్టడం రామాయణ రచనకు దారి తీసింది.)




దీపావళి శుభాకాంక్షలతో...

★ ఇప్పుడు మీ ముందుకు ★ చిల్లపల్లివారి
★ ప్రప్రధమంగా ★ సొంతమగ్గాలపై తయారై
★ మహిళాలోకం మెచ్చిన వినూత్న వస్త్రాలు
★ వేలాదిరకాల కంప్యూటర్ డిజైన్‌లలో పట్టు, ఫ్యాన్సీ, పెళ్ళి, పేరంటాలకు, పండుగలకు, మహిళలు మెచ్చే ప్రశస్త, పట్టుచీరల వినూత్న వస్త్రాలయం


తయారీ ధరలకే పట్టు చీరలు
మహిళా లోకానికి ఇదే మా ఆహ్వానం

చిల్లపల్లి
నాగేశ్వరరావు & సన్స్ ఎ.సి.
షాప్ నెం: 173
మొదటి అంతస్తు, వస్త్రలత, విజయవాడ
ఫోన్: 426758

కంచి పట్టు
గద్వాల్ ★ కొత్తకోట
కలకత్తా ★ ఫ్యాన్సీచీరలపై

కార్తీక మాసం
పెళ్ళిళ్ళ సందర్భముగా
హోల్‌సేల్ ధరలకే

మహిళా లోకానికి ఇదే మా ఆహ్వానం
గోలిశేషయ్య & కో A.C.
వస్త్రలత మేడపైన, షాపు నెం : 139, విజయవాడ-I.
ఫోన్ : 426280

# కవులలోపల  బమ్మరాకాని...!

విజయవాడలో సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులైన గూడూరి వియ్యన్న గారిల్లు సాహిత్య నిలయంగా కూడా వాసికెక్కింది.

ఒకసారి మాధవపెద్ది బుచ్చి సుందరరామశాస్త్రి గారు, వేదుల సత్యనారాయణ శాస్త్రి గారు, కాటూరి వెంకటేశ్వరరావు గారు, దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు, అప్పటికి బాగా యువకులైన రాచకొండ నరసింహమూర్తిగారు- వీరంతా కూచుని పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు వియ్యన్న గారింట్లో. ఇంతలో విశ్వనాథ సత్యనారాయణ గారు వచ్చి చేరారు.

ప్రసంగవశాన ఆ మాటా ఈ మాటా వచ్చి ''కవుల సాంగత్యం చేసి బాగుపడ్డ వాడెవడూ కనిపించడం లేదు. మనల్ని దగ్గరికి చేర్చి దివాలా తీసిన వాడేగాని బాగుపడిన వాడు ఒకడూ లేడు-'' అని విశ్వనాథ గారు ప్రారంభించారు. ''కావాలంటే నా విషయమే చూడండి. నా పుస్తకాలు అంకితం పుచ్చుకున్న వాడెవడూ సవ్యంగా బతికి బట్ట కట్టలేదు.'' అంటూ ఎవరెవరికి ఎంతెంత క్లేశాలు చుట్టుకున్నదీ చెప్పడం ప్రారంభించారు. అదంతా సావధానంగా విని సహజ గంభీరులైన కాటూరి వారు సైతం నవ్వుకున్నారు.

నవ్వులు ఆగీ ఆగకుండానే మాధవపెద్ది బుచ్చి సుందర రామశాస్త్రి గారు శంఖం ఒత్తినట్టు తమ కంఠం ఎత్తి విశ్వనాథపై సీస పద్యం అందుకున్నారు.

''పండు వంటి గృహస్థు పైడి పాట్యగ్రహా
రికుడు నీ కృతిచె దరిద్రుడయ్యె''

(అంటే బెల్లంకొండ రాఘవరావుగారన్న మాట)

ఆ తరువాత పాదాన్ని వేదుల వారిలా పొడిగించారు-

''కోరి నీ కృతిగైకొన్న పెన్నాడయ్యె
వారి కయ్యెను స్థల భాండశుద్ధి''

(అంటే పెన్నాడ కదాళం రఘునాథ చక్రవర్తి)

విశ్వనాథ వారు వింటూ తెగ నవ్వుకుంటున్నారు.

మూడోపాదం నరసింహమూర్తి చెప్తాడని వేదుల వారు ప్రకటించారు.

నరసింహమూర్తి గారు ముందు భయపడ్డా తర్వాత విశ్వనాథ వారు కూడా ఉత్సాహపరచడంతో-

''కొన్నది లేద ఊ కొన్న పాపానికే
ముక్త్యాల దొర రాజ్యమునకు బాసె'' అన్నారు.

'వహ్వా' అన్నారంతా-

నాలుగో పాదం కృష్ణ శాస్త్రి గారి వంతు అయింది.

''శుభమంచు క్రొత్తింట జొచ్చుచు, నీ కృతి
గొన్న లింగము కొంప కూలిపోయె'' అన్నారు.

(లింగము అంటే బందా కనకలింగేశ్వరరావుగారు. వారికి ప్రథమ భార్య గతించారు)

ఇక ఎత్తుగీతి మిగిలింది.

''జారె నీ కడిమి ని టంగుటూరి పదవి'' అన్నారు కాటూరి వారు

(కడిమి అంటే కడిమి చెట్టు నవల)

''కూలె కాశినాథుడు నీ త్రిశూలహతిని'' అన్నారు బుచ్చి సుందర రామ శాస్త్రి గారు.

అంతవరకు అయాక కాటూరి వారు అందరినీ లేచి నిలబడమన్నారు. ''రెండు చేతులూ జోడించి నేను చెప్పినట్టు చెప్పండి'' అని మిగిలిన రెండు పాదాలు ఆయన పూరించారు.

''కవుల లోపల బమ్మ రాకాసి వీవు
దండమురబాబు నీదు కైతలకు నీకు''

సీస పద్యం మొత్తం పూర్తయింది. వాతావరణం నవ్వులతో నిండిపోయింది.

(ఈ సంఘటనతో ప్రమేయం వున్న రాచకొండ నరసింహమూర్తి గారు చెప్పగా యిది తెలిసింది.)

పట్టుకున్నాడు. ప్రిన్సిపాల్ మేధావి పిచ్చి మొహం వేశాడు. అందుకని కూడా ఆయన్ని పి.ఎమ్. అంటూ ఉంటారు.

ఆరు నెలల క్రితం ఈ కాకా తన కాలేజీలో నేషనల్ సెమినార్ ఏర్పాటు చేసి దానికి చందాలు పోగు చేస్తూ చందా ఇమ్మని ఎల్.పి.కి కూడా రాసినప్పుడు ముందు ఆశ్చర్యపోయి ఆపైన 'కాసులకీ మా కాలేజీయే కావాలి. కేసులకూ మా కాలేజీయే కావాలి. పోలీసు వాళ్ళకి బ్రోతెల్ కంపెనీ కావాల్సి వచ్చినట్టు' అని సణుక్కుని కాలేజీకి కొందామన్న ఒక ఎక్విప్‌మెంటు మానేసి చందా ఇచ్చాడు. ఇవ్వకపోతే ముందు ముందు ఏం గడ్డి పెడ్తాడేమోనన్న భయంతో.

కాసుల కామరాజు లాగా నోరు పారేసుకోడు రెండో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలు. అతన్ని బస్సుల బసవరాజంటారు. బ.బ. తన కాలేజీలో కల్చరల్ కార్యక్రమానికి, ఇంట్లో కళ్యాణాలకి బస్సుల్ని పంపమని, బంట్రోతుల్ని పంపమని మాత్రం అడుగుతూ ఉంటాడు. కమిటీ మీటింగుల్లో మాత్రం పి.పి.గారు ఎక్కడ చుక్కల గీత గీస్తే అక్కడ సంతకం పెట్టేస్తాడు బుద్ధిగా.

వీళ్లిద్దరినీ అవసరమైతే తను వంచగలడని ఎల్.పి.కి తెలుసు. కాని పి.పి. గారు కొరకరాని కొయ్య కదా! మానుని వంచకుండా మొక్కల్ని వంచి లాభం లేదు అని ఊరుకున్నాడు. ఇవాళ ఎల్పీని చూడటానికి పి.పి. వస్తున్నాడని తెలిసినప్పటి నుంచి ఎందుకో తెలియక ఎల్.పి. కంగారు పడ్తుంటే సి.ఎమ్. తన థియరీలు చెప్పుకోబోయారు.

''మేష్టారూ! మీరు నాకో సాయం చెయ్యాలి'' అన్నాడు ఎల్.పి.

''చెప్పండీ ఏ విషయంలో ఆర్గ్యుమెంటు తయారు చెయ్యమంటారు'' అని పి.ఎమ్. ఉత్సాహంగా అడిగాడు.

'అంత కష్టమైన పని కాదులెండి. కాస్త పి.పి.గారు వచ్చే సమయానికి మీరు మీ ఆవిడను తీసుకుని సినిమాకి వెళ్లండి' అని ఎల్.పి. కోరాడు.

''పరవాలేదు సార్ ఉంటాను'' అన్నారు సి.ఎమ్. ''వద్దమ్మా'' అన్నాడు

ఎల్.పి. పి.ఎమ్.వెళ్ళిపోయాడు తప్పక.

పి.పి.గారు బయల్దేరే ముందు మునిసిపల్ మేయర్‌కి ఫోన్ చేశారు. ''మా వీధిలో చెత్తకుండీ మాటేం చేశారు'' అంటూ.

''తీయించేస్తాను.''

''గుడ్! మా ఇంటి కెదురుగుండా చెత్తకుండీ ఉంటే మా ఇంట్లో వాళ్ళ ఆరోగ్యానికి భంగకరం కదా''

''నిజమే! అందుకనే మీ ఇంటికి చాలా దూరంగా పక్క వీధిలోకి మార్చెయ్యమన్నాను'' అన్నాడు మేయర్.

''మరీ అంత దూరం చెయ్యకండి. మా ఇంటి దగ్గర వద్దన్నాను కదా అని మరీ మాకు అందుబాటులో చెత్తకుండీ లేకుండా చేస్తే మా ఇంట్లో చెత్త ఎక్కడ పారేసుకుంటాం. పని మనిషి రాకపోతే మా ఆవిడ పక్క వీధికెళ్ళి చెత్త పారేసి రావాలి లేకపోతే అసహ్యంగా వీధిలో అన్నా పారపొయ్యాలి. చెత్త కుండీలు మన గుమ్మానికెదురుగా ఉండరాదు. కానీ అందుబాటులో ఉండాలి. అందుచేత మా రెండిళ్ళ తరువాత ఓ సైటులో ఇంకా ఇల్లు కట్టలేదు ఓనర్స్. అందాక అక్కడికి మార్పించండి'' అన్నారు. పి.పి.గారు.

మేయర్ పి.పి.గారి మాటల్లో సబబు గమనించి ''అల్లాగే చేయిస్తాలెండి'' అన్నాడు. పి.పి.గారు ఎల్.పి. దగ్గరకి కార్లో బయలుదేరాడు. దారిలో 'స్లమ్‌క్లియరెన్సు బోర్డ్' వారి కార్యాలయం దగ్గర ఓ క్షణం కారాపమని లోపలికి వెళ్ళాడు. అక్కడి ఆఫీసర్ పి.పి.కి చాలా మర్యాద చేసి కూర్చోబెట్టాడు.

''మా ఇంటికి రెండు ప్లాట్లవతల ఒక ఖాళీ స్థలం ఉంది. అందులో పాకలు లేచేయి. మీరు వాటిని క్లియర్ చేయించాలి. వాటివల్ల మా ఏరియాలో రియల్ ఎస్టేట్ వాల్యూ పడిపోతోంది'' అని పి.పి.గారు చెప్పారు.

''నిజమేనండి! స్లమ్ క్లియరెన్సీ బోర్డూ ఊరవతల వీళ్ల కోసం ఓ కాలనీ కడుతోంది. అక్కడికి షిఫ్ట్ చేస్తాం'' అన్నాడా ఆఫీసర్.

''ఇలస్ట్రేటెడ్ వీక్లీలో ఓసారి అర్బన్ డెవలప్‌మెంట్‌లో స్లమ్ 'లేబర్ ఫోర్స్‌ని' సప్లై చేస్తాయని స్లమ్స్ లేకపోతే అర్బన్ లైఫ్ అస్తవ్యస్తమైపోతుందని ఓ బ్యూటిఫుల్ ఆర్టికల్ వచ్చింది. చదివారా'' అని పి.పి.గారడిగారు. ఆయన ఏ దారిలో వెళ్తున్నాడో అర్థం కాని ఆఫీసర్ మొహమాటంగా తలూపాడు ఓ పిచ్చి నవ్వు నవ్వి.

''పనిమనిషి రాకపోతే మన భార్యలే పాచి పని చెయ్యాలి. ఇస్త్రీ బండీ వాడు రాకపోతే మనమే ఐరనింగ్ షాపులు పెట్టాలి'' అని పి.పి. ఆగారు.

''మరి!'' అన్నాడు ఆఫీసరు.

''అందుకే స్లమ్స్ అనే ఉండాలి. ఊరు చివరుంటే వాళ్ళకి మనం అందుబాటులో ఉండం. అందుకని ఊరు చివర నున్న కాలనీలో ఉన్న లేబర్ అంత దూరం నుంచి మనిళ్లకి వచ్చినందుకు వాళ్ళు వెచ్చించే వ్యయప్రయాసలకి మనం మరింత జీతం రూపంలో చెల్లించాలి. అంటే అప్పుడు మనకి వాళ్ళు అందుబాటులో ఉండరు.''

''నిజమే సుమండీ!'' అన్నాడు ఆఫీసర్ కొద్దిగా ఆలోచన నటించి.

''అందుకని స్లమ్స్ ఊరు మధ్యలోనే ఉండాలి. కాని అవి మన ఇంటి చుట్టుపట్లా, మన పెరట్లోనూ ఉండరాదు. మన పరిసరాలు శుభ్రంగా ఉండాలి కదా! అందుకని ప్రైమ్ మినిస్టరు గారి పేరు మీద ఓ కాలనీ, వాళ్లకోసం ప్రస్తుతం రైల్వే లైన్ అనుకొని ఉన్న గ్రేవ్ యార్డులో పెట్టించండి.''

''మరి గ్రేవ్ యార్డో! అది ఊళ్ళో అందరికి దగ్గరగా ఉంది కదా! అది


Deepawali Greetings

SRI VIJAYA DURGA CHEMICALS

26-23-31, Sundaramma Street

Gandhi Nagar

VIJAYAWADA - 520 003.

Suppliers in : Offset Materials

## పింగళివారి అభిరుచి



స్టూడియో సిబ్బంది, సాంకేతిక నిపుణుల సౌకర్యార్థం విజయా స్టూడియోలో ఒక ఫలహార శాల ప్రారంభించారు. అప్పట్లో పింగళి నాగేంద్రరావు గారు విజయా వారి ఆస్థాన కవి. కొద్ది రోజులు గడిచాక విజయా అధినేతలలో ఒకరైన నాగిరెడ్డి గారు పింగళి గారితో ఇష్టాగోష్టి మాట్లాడుతూ ''మన క్యాంటీన్‌లో ఫలహారాలు ఎలా వుంటున్నాయండీ'' అని అడిగారు.

''మన క్యాంటీన్ లోనివా నేనింతవరకు రుచి చూడనే లేదు'' అన్నారు పింగళి.

నాగిరెడ్డి గారు నివ్వెరపడి క్యాంటిన్ గుమాస్తాని ఖాతా పుస్తకంతో సహా రమ్మని కబురంపారు.

పుస్తకం చూస్తే పింగళివారి పేరు కింద ఇడ్లీలు, దోశలు, వడలు ఇంకేవో రాసి వున్నాయి. నాగిరెడ్డి గారు తీవ్రంగా ఆ గుమాస్తా వంక చూశారు. అతను బిక్కచచ్చి నిలబడ్డాడు. సందర్భం గమనించిన పింగళి ఆ గుమాస్తావైపు తిరిగి ''ఏమోయ్ ఎంతైనా పేరున్న కవిని కదా! నా పద్దులో రాస్తే ఇలాంటివా రాసేది ఎవరైనా చూస్తే పింగళి చవకబారు తిండి తింటున్నాడని అనుకోరూ- నా రుచిని, అభిరుచిని శంకిస్తారు కూడా. ఇహమీద జాంగ్రీలు, రసగుల్లాలు లాంటివి రాస్తుండు'' అని కేకలు వేశారు.

ఆ మాటలకు నాగిరెడ్డి సైతం నవ్వాపుకోలేక పోయారు. పింగళి గారు ఆ సన్నివేశాన్ని ఒక జోక్‌గా మార్చి వుండకపోతే ఆ క్షణాన ఆ వుద్యోగి నిరుద్యోగి అయి వుండేవాడు పాపం.

ఎక్కడకి మారుద్దాం అంటారు'' అని ఆఫీసర్ ఆశ్చర్యంగా అడిగాడు.

''మీరు ఇప్పుడు కడదామనుకొంటున్న స్లమ్ క్లియరెన్సు కాలనీ దగ్గరికి మార్చండి శ్మశానాన్ని. మనుషులు ఎప్పుడో కాని చావరు కదా! ఆ ఒక్క రోజు ప్రతి కుటుంబం కొంచెం ఎక్కువ కష్టపడితే పోతుంది'' అని పి.పి.గారు సూచించి, ''వస్తాను ఆలోచించండి.'' అంటూ బయలుదేరారు.

పి.పి.గారు అక్కడ్నుంచి నేరుగా ఎల్.పి. దగ్గరకు వెళ్ళారు. ఎల్.పి. కాదు దగ్గరే పి.పి.ని రిసీవ్ చేసుకుని తన ప్రైవేట్ కాలేజీలో తన ఎ.సి. గదికి తీసుకు వెళ్ళి కూర్చోబెట్టి 'అనవసరంగా శ్రమ తీసుకుని వచ్చారు, నేను వద్దును కదా'' అన్నాడు.

''చాలా రోజులైంది మీ కాలేజీని చూసి అని బయలుదేరాను. లాస్టియర్ చూసిన దాని కంటే చాలా బాగా డెవలప్ అయింది. కంప్యూటర్ కోర్సు కూడా మొదలుపెట్టారు కదా!''


అన్నాడు.

గవర్నమెంటు ఆ కోర్సు శాంక్షన్ చేసే ముందు పి.పి.ని, కాకాని, బబలను



# మంగళాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం, మంగళగిరి



శ్రీ లక్ష్మీనృసింహస్వామి



గాలిగోపురం



శ్రీ పానకాల స్వామి

## యుగయుగాల దేవుడు శ్రీ పానకాల నరసింహస్వామి, మంగళగిరి

"కృతేసుదామబ్ధి భవాం! త్రేతాయామాజ్యముత్తమమ్
ద్వాపరేకామదుక్ క్షీరం! కలౌఖండగు దొదకమ్
పానం కరోమ్యహం నిత్యం అర్ధమ్ సుష్టుక్ర మాతృథక్
వసేష్యద్రౌ సదా సమ్యద్ధక్తానుగ్రహ కామ్యయా"

కృతయుగమున సముద్రము నుంచి యుద్భవించిన అమృతమును, త్రేతాయుగమునందు ఉత్తమమైన నేతిని, ద్వాపరయుగమున కామధేను క్షీరమును, కలియుగమున పటిక బెల్లపు పానకమును ఈ విధముగా ప్రతి రోజును భక్తులు తెచ్చిన దానిలో సగము గ్రాగుచూ, భక్తుల యందలి అనుగ్రహమును వెల్లడిపరచుచూ ఈ పర్వతమునందే నివసించి యుందును. మీరు కూడా నేను సేవింపగా మిగిలిన దానిని త్రాగి పావనులై ఇచ్చట యుండుడు.

మంచి సువాసనగల పుష్పములు, తులసీదళములు పవిత్ర పల్లవములు మొ. వానితో పూజ చేయవలయును అని ఇంద్రాదులను, ఏకాదశ రుద్రులను గూర్చి ఆనతిచ్చి అభయమిచ్చెను. నృసింహాకృతిస్వామి ఇప్పటికిని పర్వతమున భక్తుల సేవలను అందుకొనుచూ వారిని కృతార్థులనొనరించుచుండెను.

ఎగువ శ్రీ పానకాల స్వామి ఆలయము ఉ.7గం.ల నుండి మ. 1గం. వరకు మాత్రమే తెరచి యుండును. దిగువ ఉ. 5గం. నుంచి మ. 1గం. వరకున్నూ సా. 4గం.ల నుంచి 8గం.ల వరకున్నూ తెరచియుండును. కాన భక్తులు శ్రీ స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించ ప్రార్థన. శ్రీ స్వామివారి సన్నిధిన నిత్య అన్నదాన పథకము ప్రవేశపెట్టబడినది. మీరున్నూ అన్నదాన పథకములో చేరి శ్రీ స్వామివారి ఆశీస్సులు స్వీకరించ ప్రార్థన.

**మూతక్కి కోటయ్య, కార్యనిర్వహణాధికారి**

కమిటీగా వేశారు. బబ కాకాలు శాంక్షన్ చేయవద్దంటుంటే పి.పి. ''వారికి ఒక అవకాశం ఇచ్చి చూద్దాం'' అన్నాడు. అందుకని ఎల్.పి., పి.పి.కి ఓ విధంగా ఋణపడి ఉన్నాడు.

''కంప్యూటర్ కోర్సులో సీట్లు వేడి వేడి పకోడీల్లాగా అమ్ముడైపోతూ ఉండాలి'' అన్నాడు. పి.పి.నవ్వుతూ.

''మామూలుగా అయితే అంతేనండి. కాని ఈ కాలేజీ ఊరుకి దూరంగా ఉంది కదా. అందుకని మిగిలిన కాలేజీల కుండేలాంటి రష్ ఇక్కడ ఉండదు.''

''ధర ఎంతుందేం'' అని పి.పి.గారు కుతూహలంగా అడిగాడు.

''ఊళ్ళో లక్ష ఇరవై వేలంటే...'' ఎల్.పి. ఆగాడు తను దాన్ని ఎనభై వేలకు అమ్ముతున్నట్టు చెప్పడం మంచిది కాదేమోనని.... ''ఇక్కడ యాభై వేలుంది'' అంటూ పూర్తి చేశాడు.


''మినిమమ్ రిక్వైర్‌మెంటు ఎంట్రెన్స్ పాసవాలేమో కదా!''

''అవునండి! కానీ మేము దానికి తోడు కనీసం గ్రూపులో 60 శాతం రానివాళ్ళని తీసుకోవడం లేదు'' అన్నాడు ఎల్.పి.

''అయితే సీట్లు ఖాళీగానే ఉండి ఉండాలే!''

ఎల్.పి. ఏ మవసరం ఎప్పుడు వస్తుందో అని ఒక

## ఆంధ్ర కథా విష్ణువు




బహు భాషావేత్త, పుంభావ సరస్వతి - చక్కని తెలుగుతనానికి మరో పేరు మల్లాది రామకృష్ణశాస్త్రి. అటు పాశ్చాత్య సాహిత్యాలు, ఇటు ప్రాచ్య విధానాలు క్షుణ్ణంగా ఆకళింపు చేసుకున్న వ్యక్తి. ఒకనాడు వేసవిలో మిట్ట మధ్యాహ్నం వేళ కొత్త తాటాకు విసనకర్రతో విసురుకుంటూ విశ్రమించిన శాస్త్రి గారిని ''తమకెన్ని భాషలు వచ్చునండీ'' అని ఎవరో అడిగారట. అందుకు శాస్త్రిగారు ఏమో నాకూ తెలియదు అన్నట్టు చూసి, పెన్ను తీసి ఆ విసనకర్ర వంపుల పైన ఆకునకు ఒక భాషలో ఆయన సంతకాలు పెడుతూ వెడుతుంటే విసన కర్రను రెండో పక్కకు తిప్పవలసి వచ్చిందట!

మల్లాది రామకృష్ణ శాస్త్రిగారు సనాతన కుటుంబంలో పుట్టినా సరసత, రసికత తెలిసిన వారు. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు వ్రాసిన ''రక్షా బంధనం'' నవలలో ఒక సానివాడను కళ్ళకు కట్టినట్టు చిత్రించారు. హృదయోల్లాసంగా వర్ణించారు కూడా. ఆ నవల చదవగానే మల్లాదివారు చల్ మోహనరంగా అంటూ నిజంగానే ఆ వూరు వెళ్ళారట. ఆ సంగతి తెలిసిన మిత్రులు అడిగితే ''అవును శ్రీ పాద వ్రాసింది అతిశయోక్తో, స్వభావోక్తో తనిఖీ చెయ్యాల్సిన బాధ్యత వుంది కదా'' అన్నారట. తర్వాత వారి వ్రాతలలో అతిశయోక్తి లేదని కూడా సెలవిచ్చారట.


దర్శించండి తరించండి

**శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం**

**తిరుమలగిరి, జగ్గయ్యపేట (మం), కృష్ణాజిల్లా**



జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామంలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధి గాంచింది. ఆలయ కొండపై స్వామివారు స్వయంభువుగా అవతరించారు. వాల్మీకి రూపంలో వెలసిన స్వామివారు ఆ రోజు నుంచి ఆరాధించబడుతున్నారు. నిత్యకళ్యాణం, పచ్చతోరణంగా వెలుగొందుతున్న స్వామివారికి ప్రతియేటా కళ్యాణ మహోత్సవమును చైత్రశుద్ధ పౌర్ణమిరోజు రాత్రి 12 గంటలకు నిర్వహించబడుతుంది. భక్తులకు ప్రత్యేకంగా సత్రాలు వసతిని కల్పించడం జరిగింది. ఇట్లు

**కె. సాంబశివరావు**

**కార్యనిర్వహణాధికారి**



## సరదా బిరుదులు

ఆ రోజుల్లో బ్రిటీషు ప్రభుత్వం తమ ఉద్యోగులకు, తమ ఆశ్రితులకు ప్రతి ఆంగ్ల సంవత్సరాదిన ఏవో బిరుదులు ఇచ్చి సత్కరిస్తూ వుండేది. ఓ రోజు ముట్నూరి కృష్ణారావుగారికీ, చెరుకువాడ నరసింహం పంతులు గారికీ ''మనం కూడా మన కృష్ణా పత్రిక కొందరాంధ్ర ప్రముఖులకి సరదాగా బిరుదులు ప్రదానం చేస్తే ఎలా వుంటుంది'' అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన వచ్చిందే ఆలస్యం కృష్ణా పత్రికలో జాబితా వచ్చేసింది- అవి:

వేపా రామేశం - సంతానారణ్య కుఠారా
దేమవరపు రామదాసు - సహకార కల్పద్రుమ
వల్లూరి సూర్యనారాయణ - జీర్ణ దేవాలయోద్ధారక
గిడుగు రామమూర్తి - అభినవాంధ్ర వాగనుశాసన
భమిడిపాటి కామేశ్వరరావు - పరిహాస పారిజాత
దేవులపల్లి కృష్ణశాస్త్రి - శోకరస గంగాధర
కళా వెంకట్రావు - త్రిపదార్థ తత్వవేది
పట్టాభి సీతారామయ్య - ప్రతివాద భయంకర
గద్దె రంగయ్యనాయుడు - సర్వ సభారంజన్
న్యాయపతి నారాయణమూర్తి - అఖిలాంధ్రకేతక మసాలాధ్యక్ష

ఇలా సరదా బిరుదులు యిచ్చాక అనుమానం రాకుండా వుండటానికి చెరుకువాడ వారు ''ఆంధ్ర భీమా డిండిమ'' అని, ముట్నూరి వారు ''మౌన ముద్రాలంకార'' అనే బిరుదులు తగిలించుకున్నారు. అప్పుడు సరదాకి యిచ్చిన బిరుదులు స్థానికంగా నిలిచిపోయాయి కూడా.

ట్రెండు సీట్లు ఎప్పుడూ ఉంచుతాడు.

''రెండు సీట్లు నిండలేదు''.

''నాకు రెండు వద్దుగాని ఒకటి కావాలి!'' అన్నాడు పి.పి.

ఎల్.పి.కి. పక్కలో బల్లి పడ్డట్టు ఉలిక్కిపడ్డాడు. పెద్ద చదువుల పెద్ద తల కాయ, ఓ పెద్ద విద్యావేత్త రాష్ట్రంలో చదువుల 'స్టాండర్డ్స్' పడిపోకుండా ఉద్ధ రిస్తూ వస్తున్న కుర్మావతారం. దిగ్గజం. ఆయన కో సీటా! వేళాకోళం ఆడు తున్నాడా అనుమానించాడు కాని ఎల్.పి. ప్రపంచ జ్ఞాని.

''అల్లాగేనండి! కుర్రాడెవరండి అరవై శాతం వచ్చాయా అండి'' అని అడి గాడు.

''నా మేనల్లుడే. గ్రూపులో నలభై వచ్చాయి. ఎంట్రన్సులో రాంకు బాగా రాకపోయినా పాసయ్యాడులెండి. మీ మినిమమ్ రిక్వైర్‌మెంట్స్‌కి ఢోకా లేదు'' అని చాలా తాపీగా పి.పి.గారు చెప్పారు. ఆ రాంకు వాళ్ళని ఎల్.పి. సివిల్‌లో కూడా తీసుకోలేదు. కాని అడిగిన వాడు పి.పి. అవశ్యము ఇవ్వమనగరాదు.

''స్టాండర్డ్స్ పడిపోతాయేమో...!''

''మావాడు చాలా తెలివైనవాడు...''

''చేరమనండి'' అన్నాడు గొంతు పెగల్చుకొని ఎల్.పి.

''మనం ఒరికొకరం కావాల్సిన వాళ్ళం. కన్సెషన్...''

పి.పి.గారంతటివాడు కోరాడు.

''అడక్కుండానే ముప్పై వేలు తగ్గించానే ఎం చేతున్రా దేవుడా' అనుకొని.

''మీరే చెప్పండి'' అన్నాడు.

''ఓ పాతిక చేసుకోండి'' అన్నాడు పి.పి. తుని తగవు చేసే ధోరణిలో న్యాయం చేయటమే కాదు. న్యాయం చేస్తున్నట్టు కనపడాలి కూడాను.

ఎల్.పి. నోరెత్తలేదు.

''కంప్యూటర్లన్నీ ఎప్పటికి వస్తాయి'' అని పి.పి.గారు కొద్దిగా అధికారం కలిపిన గొంతుతో అడిగారు ఈసారి.

''డబ్బు సమకూడగానే'' అని నసిగాడు ఎల్.పి.

''ముందర దీనికి కావలసినవన్నీ కొనండి. తతిమ్మా కోర్సులని తరువాత కొందరు గాని.''

''మీరు గత సంవత్సరం మీ రిపోర్టులో సూచించినవి ఈ సంవత్సరం బడ్జెట్‌లో కొనకపోతే రికగ్నిషన్ తీసేస్తామన్నారు కదా!''

''కంప్యూటర్సు అన్నిటికంటే ముఖ్యం'' అంటూ పి.పి.గారు వాదన ఇంక అనవసరమన్నట్లు లేచారు.

ఈ సీటులో వచ్చిన నష్టం, కంప్యూటర్స్‌కి ప్రయారిటీ... కాసులు, బస్సులు.. ప్రైవేటు కాలేజీల్లో సీటి ప్రభావం... ఏమిటి ఎవడిక్కావాలి... వాళ్లకి కావలసినది వాళ్ళ వాళ్ళకి సీట్లు. విమర్శించడానికి, అధికారం ప్రదర్శించడానికి కొన్ని కాలేజీలు... వెళుతున్న పి.పి. కారుకి వీడ్కోలు ఇస్తున్న ఎల్.పి. ఆలో చనలు మొత్తం సిస్టమ్ చుట్టూ తిరుగుతున్నాయి.

పి.పి. తన ఆఫీసుకు వెళ్ళారు. ఆయన సెక్రెటరీ ఆయన కోసం ఎదురు చూస్తోంది. బాత్‌రూమ్‌కి వెళ్ళి ఫ్రెష్ అయి వచ్చి ఏంటీ రూమ్లోకి వచ్చి రిలాక్స్ అయ్యారు. ఆయన సెక్రెటరీ ఆయనకి సేదతీరే పానీయం ఇచ్చింది.

''ఆ టి.వి. పెట్టు నా ఇంటర్వ్యూ వస్తుంది ఇంకొంచెం సేపులో'' అన్నా రాయన. ఆమె టి.వి. ఆన్‌చేసి ఆయన కనుసన్నల ననుసరించి ఆయన చేతుల్లో తన దేహం పెట్టింది.

కార్యక్రమం మొదలైంది.

''అవును! అంటాను! డొనేషన్ల విధానం దేశానికి పట్టిన అరిష్టం. అందుకే ఎత్తేయాలి. సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం వచ్చే సంవత్సరం నుంచి కాపిటేషన్ ఫీజుండదు. ఎన్‌హాన్స్‌డ్ ఫీజ్ తప్ప. డబ్బుకి వళ్ళమ్ముకునే వేశ్యకు, డొనేషన్‌కి సీట్లమ్ముకునే కాలేజీకి తేడా లేదు. ఈ రెంటినీ ఆలోచనాపరులు వ్యతిరేకిం చాలి'' అని పి.పి.గారు టీ.వి.లో సెలవిస్తుంటే గదిలో పి.పి.గారు అధికార పూర్వకంగా తన మేనల్లుడికి సీటిప్పించిన మత్తుకు తోడుగా సెక్రెటరీ మెత్తని వళ్ళు నిమరటంలోని మత్తు జోడించి మత్తు పానీయం సేవిస్తున్నారు.

సెక్రటరీ ఆలోచిస్తోంది- ''ఆయనకి చెత్తకుండీలంటే అసహ్యం. కాని ఆయనకి, వంట్లోని ఇంట్లోని చెత్త దించుకోడానికి అందుబాటులో చెత్త కుండీలు కావాలి.''

(1992-93 విద్యా సంవత్సరంలో డొనేషన్లు పుచ్చుకోటానికి ప్రభుత్వం అనుమతించగానే పబ్లిక్కుగా వాటిని తిట్టే పెద్దలు చాటుగా సీట్ల కోసం ఎగ బడటం తెలిసిన వాళ్ళు నవ్వుకోగా విని వ్రాసినది.

(రచయిత)